క్లుప్తంగా

నేడు 'ఉల్లాస్'పై శిక్షణ

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలో జుమ్మెరత్ పేట్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఉల్లాస్' కా ర్యక్రమంపై ఉపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈవో రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఎంఈవోలు ప్రతీ మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను శిక్షణకు హాజరయ్యేలా చూడాలని సూచించారు.

అంబులెన్స్‌లో ప్రసవం

కడెం: మండలంలోని పాండ్వపూర్ పంచాయతీ పరిధిలోని కాసుగూడెంలో కనక గిరిజబాయి అనే గర్భిణికి బుధవారం ఉదయం నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి గిరిజబాయిని అంబులెన్స్‌లో ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా.. నర్సాపూర్ సమీపంలో ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఈఎంటీ మురళీ, పైలట్ వసంత్‌రావు ప్రసవం చేయగా బాబు జన్మించాడు. అనంతరం తల్లీబిడ్డలను ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అంతర పంటలతో ఆదాయం

కడెం: ఆయిల్‌పాం తోటల్లో అంతర పంటలు సాగు చేసుకొని ఆదాయం పొందాలని ఉద్యాన అధికారి స్పందన అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నాడెం సత్యవతికి చెందిన ఆయిల్‌పాం తోటలో సాగు చేసిన బంతి పంటలను పరిశీలించారు. తోటలో పాదులు ఏర్పాటు చేయి విధానం వివరించారు.

మహిళను కాపాడిన పోలీస్

బాసర: మండలకేంద్రానికి చెందిన అనురాధ అనే వివాహిత ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో గోదావరి నది వద్దకు వచ్చి ఆత్మహత్యకు యత్నించింది. అనుమానస్పదంగా తిరుగుతున్న ఆమెను వంతెన వద్ద విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ మోహన్‌సింగ్ ప్రశ్నించి. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కౌన్సెలింగ్ ఇచ్చి అనురాధను తల్లి రుక్మిణికి అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

లోకేశ్వరం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తామని మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌గౌడ్ అన్నా రు. బుధవారం మండలంలోని గడ్‌చాంద ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మ న్‌రాజ్, హెచ్‌ఎం సాయాగౌడ్ ఉన్నారు.

సాగు పాఠాలు



నాటు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం వరిపొలాల్లో పర్యటించి సాగు పాఠాలు నేర్చుకున్నారు. నారు పోసే విధానం, నాటు వేసే పద్ధతి, సస్యరక్షణ చర్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం వసంత, ఉపాధ్యాయులు శ్యామల, ఎల్లన్న, విద్యార్థులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూంల పరిశీలన

ముధోల్: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను బుధవారం జెడ్పీ సీఈవో గోవింద్ నాయక్ పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ముధోల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్ రూమ్‌కు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఎంపీడీవో శివకుమార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భైంసా, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి అధికారులున్నారు.

ఆన్‌లైన్ క్లాస్‌లు వినాలి



అధ్యాపకులతో డీఐఈవో పరశురాం

కడెం: ఇంటర్‌బోర్డు అందించే ఫిజిక్స్‌వాలా, క్లాట్ ఆన్‌లైన్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఐఈవో పరశురాంనాయక్ అన్నారు. బుధవారం కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో సందర్శించారు. ఈసందర్భంగా క్లాసుల నిర్వహణ, విద్యార్థుల బోధనపై పలు ప్రశ్నలు అడిగారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సరిత, స్టూడెంట్ కౌన్సిలర్ ప్రసాద్, అధ్యాపకులు శరణ్య, రజిత, నరేశ్, రాజేందర్ ఉన్నారు.

సర్వేయర్లకు శిక్షణ

సారంగపూర్: ఇటీవల కొలువులు పొందిన 11 మంది ట్రెయినీ సర్వేయర్లకు సర్వేయర్ యోహాన్ బుధవారం మండలంలోని కంకెట గ్రామంలో శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా భూమి కొలతలు, గొలుసుల ద్వారా కొలతలు, జీపీఎస్ పరికరంతో కొలతలు నిర్వహించే విధానాలపై సీనియర్ సర్వేయర్ అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో మ్యాపు, టీపన్ ఆధారంగా భూమి కొలిచే విధానంపై తర్ఫీదునిచ్చారు. సాగర్ తదితరులున్నారు.

రాఖీ సందడి షురూ..



నిర్మల్ బస్టాండ్ ఎదుట రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకుంటున్న తీరొక్క రాఖీలు

- నిర్మల్‌లోని రోడ్ల వెంట వెలిసిన దుకాణాలు
- అభిరుచులకు అనుగుణంగా వెరైటీలు

నిర్మల్‌టౌన్: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను మన సంస్కృతిలో ఎంతో పవిత్రంగా భావిస్తారు. శనివారం రాఖీ పౌర్ణమి కావడంతో జిల్లాకేంద్రంలోని మార్కెట్లో, రహదారులు వెంట దుకాణాలు వెలిశాయి. ఈసారి సరికొత్త వెరైటీలతో రాఖీలు కళకళలాడుతున్నాయి. దీంతో బస్టాండ్ పరిసరాలు, స్వీట్‌షాపుల దుకాణాలు రద్దీగా మారాయి.

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి..

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వెరైటీల రాఖీలను ముంబై, కోల్‌కతా, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి జిల్లా వ్యాపారులు దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారు. జిల్లాకేంద్రంలోని ఓల్డ్, న్యూ బస్టాండ్, శివాజీ చౌక్, ఈద్గాం చౌరస్తా ప్రాంతాల్లో వెలిసిన రాఖీ సెంటర్లలో పట్టణంతోపాటు గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి కొంటున్నారు. రంగుల దారాలు, రకరకాల పూసలు, వెండి రాఖీలు బంగారు పూతతో చేసిన వివిధ ఆకృతుల రాఖీలకు డిమాండ్ పెరిగింది. రూ.1 నుంచి మొదలుకొని రూ.వెయ్యి వరకు రాఖీలు అందుబాటులో ఉన్నాయి. ఫ్యాన్సీ రాఖీలకు అధికంగా గిరాకీ ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

రద్దీగా బస్టాండ్

శనివారం రాఖీ పౌర్ణమి.. ఆదివారం సెలవు దినం కావడంతో పాఠశాలలు, కళాశాలలకు రెండు రోజులు సెలవులు వచ్చాయి. బస్టాండ్ రద్దీగా మారనుంది. శుక్రవారం సాయంత్రం నుంచే విద్యార్థులు ఇంటి బాట పట్టనున్నారు.

కార్గో సేవలు వినియోగించుకోండి

పండక్కి వివిధ కారణాలతో దూర ప్రాంతాలకు వెళ్లలేని సోదరీమణులు ఆర్టీసీ లాజిస్టిక్(కార్గో) ద్వారా రాఖీలు, స్వీట్లను పంపవచ్చు. ఇందుకోసం నిర్మల్ బస్టాండ్‌లో డిపో మేనేజర్ పండరి ప్రత్యేక రాఖీ కౌంటర్ ఏర్పాటు చేశారు.

ఫ్యాన్సీ రాఖీలు ఇష్టపడుతున్నారు

ప్రతి ఒక్కరూ ఫ్యాన్సీ రాఖీలను ఇష్టపడుతున్నారు. గతేడాది కంటే ఈసారి ఎక్కువ వెరైటీలు తీసుకొచ్చాం. మా దగ్గర రూ.1 నుంచి మొదలుకొని రూ.వెయ్యి వరకు విలువ చేసే రాఖీలు అందుబాటులో ఉన్నాయి. – అమ్ముల సిద్ధు, షాప్ యజమాని, నిర్మల్

పంచాయతీ కార్యాలయం తరలింపు

సాక్షి ఎఫెక్ట్..

కుంటాల: మండలంలోని మెదన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడంతో చిన్నారులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 6న సాక్షిలో 'అంగన్వా డీలో జీపీ కార్యాలయం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో అధికారుల స్పందించారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పంచా యతీ సామగ్రిని తరలిలించారు. ఈసందర్భంగా గ్రామస్తులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

సరస్వతి కాల్వకు నీటి విడుదల

లక్ష్మణచాంద: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి జిల్లాలోని సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు రైతులు వరి నాట్లు వేయాలా వద్దా అనే అయోమయంలో ఉన్నారు. రైతుల ఆందోళనపై సాక్షిలో ఈనెల 4న సరస్వతికి నీళ్లు వచ్చేదెప్పుడు శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన నీటిపారుదలశాఖ అధికారులు గురువారం ఉదయం 11 గంటల నుంచి సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ కె.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కుంటాల : సామగ్రి తీసుకెళ్తున్న సిబ్బంది

ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: ఉన్నత చదువులతోనే సమాజంలో గౌరవంతోపాటు ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. బుధవారం కుంటాలలోని ఆదర్శ పాఠశాల ఫ్రెషర్స్ డే వేడుకలను మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంగ్ల విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. ఆదర్శ పాఠశాలలో మరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రగ్స్ వాడకం అనర్థాలను వివరించిన నాటిక, విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ కమల్‌సింగ్, ప్రిన్సిపాల్ రాజు, నవీన్‌కుమార్, బీజేపీ మండల కన్వీనర్ పసుల నవీన్, జి.రమేశ్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

తమకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు మంజూరయ్యేలా చూడాలని కోరుతూ కుంటాల ఆదర్శ పాఠశాల ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. గజేందర్, మమత, ముసాఖాన్, గంగన్న ఉన్నారు.

కేజీబీవీల్లో ఖాళీలకు దరఖాస్తు చేసుకోండి

భైంసాటౌన్: పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో హెడ్ కుక్(బీసీ–బి), అసిస్టెంట్ కుక్(ఎస్టీ), నైట్ వాచ్ ఉమన్(ఈడబ్ల్యూఎస్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణత, 460 మంది విద్యార్థులకు వంట చేయగల అనుభవం ఉండాలన్నారు. ఈనెల 12 నుంచి 15లోగా ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కుంటాల: మండలంలోని కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్ కోసం ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌వో సువర్ణ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు వయసుతో నిమిత్తం లేకుండా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామ కేజీబీవీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్(సహాయ వంటమనిషి) పోస్టుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంఈఓ మహేందర్ తెలిపారు. పదోతరగతి చదివి 18 ఏళ్లు నిండిన వారు ఈ పోస్టుకు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన మహిళా(జనరల్) అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు విద్యార్హత పత్రాలు, ఆధార్, పాస్‌ఫొటోతో ఈనెల 15లోగా ఎమార్సీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కుభీర్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుభీర్: మండలకేంద్రమైన కుభీర్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు వివేకానంద చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మార్కెట్ చైర్మన్ కల్యాణ్, రాములు, మాజీ జెడ్పీటీసీ చవాన్ విజయ్, శంకర్, డాక్టర్ పెంటాజీ, సూది రాజన్న, రహూఫ్, బెల్లాల, రమేశ్, మిలింద్ తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ముధోల్: మండలకేంద్రంలో నిర్వహించిన విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో శ్రీనివాస్‌గౌడ్, పోతన్నయాదవ్, ఎజాజొద్దీన్, రాంరెడ్డి, కిష్టయ్య, సాయినాథ్, రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

తానూరు: మండలకేంద్రంలోని ఫంక్షన్‌హాలులో వేడుకలు నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాజన్న, పోతారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్, మాజీ జెడ్పీటీసీ బాలేరావ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరులో విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. తూర్పాటి వెంకటేశ్, రమణాగౌడ్ ఖదీర్, భోజన్న ఉన్నారు.

జయశంకర్‌కు నివాళి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం పోరాడిన యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని.. ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పలువురు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా బుధవారం ఆయన జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆ మహనీయుడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



లక్ష్మణచాంద ఎంపీడీవో కార్యాలయంలో..



సోన్: న్యూవెల్మల్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



నిర్మల్‌లోని పోలీస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



కుభీర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..



ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తా వద్ద..



నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఐకే రెడ్డి



లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సంక్షిప్త వార్తలు

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

సోన్: మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణారావు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ఎదుట మహా ధర్నా చేపడతామని ఆయన పేర్కొన్నారు. పీఆర్టీయూ మండలాధ్యక్షులు కాలగిరి భూమారెడ్డి, సాయికుమార్, భీమేశ్వర్, నగేశ్ హెచ్‌ఎం ఆరాధన పాల్గొన్నారు.

మామడ: ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణరావు అన్నారు. బుధవారం మండలంలోని మామడ, పొన్కల్ పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణకుమార్, రాజన్న, అరవింద్ నాయకులు పాల్గొన్నారు.

బీసీలంతా రాజకీయంగా ఎదగాలి

కుంటాల: బీసీలంతా రాజకీయంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. కుంటాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడి ఆదేశాల మేరకు కుంటాల మండల నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడిగా ఎర్రోళ్ల గంగాధర్‌ను నియమించినట్లు గజేందర్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘర్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారాం, జిల్లా కార్యదర్శి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలి

సారంగపూర్: ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, స్థానిక ఎన్నికల కన్వీనర్ రావుల రాంనాథ్ అన్నారు. బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొట్ల(బి), కుప్టి తండా, గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ బీజేపీ పథకాలను వివరించారు. మండలాధ్యక్షుడు కాల్వ నరేశ్, నాయకులు రాజేందర్‌రెడ్డి, చెన్న రాజేశ్వర్, సామల వీరయ్య, అల్లాడి నర్సయ్య, నారాయణ, గుమ్ముల రవి, రంజిత్, ప్రకాశ్, వినోద్ తదితరులు ఉన్నారు.

గోవుల అపహరణను అడ్డుకోవాలి

భైంసాటౌన్: డివిజన్ పరిధిలో గోవుల చోరీ ఘటనలు పెరుగుతున్నాయని.. పోలీసులు అడ్డుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని హిందూవాహిని మహిషా నాయకులు కోరారు. పట్టణంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు దుండగులు ఇళ్ల ముందు నుంచి ఆవులను ఎత్తుకెళ్తుండటంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గోవులు అపహరించి వాటి మాంసం విక్రయిస్తున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బాధిత రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంత యువ ప్రముఖ్ చింతపండు మహేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్సి రాజు, విభాగ్ కార్యకాని గోరక్షక్ నూకల సురేష్, వీహెచ్‌పీ సహ కార్యదర్శి నవీన్, వినాయక్ తదితరులున్నారు.

ముందస్తు అరెస్టు

బాసర: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ వద్ద గురువారం చేపట్టే ధర్నాలో పాల్గొనకుండా మధ్యాహ్న భోజన కార్మికులను బాసరలోని ప్రభుత్వ పాఠశాలలో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వాలు మారినా న్యాయం జరగడం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన మొగ్లి గ్రామస్తులు

భైంసాటౌన్: తానూరు మండలం మొగ్లి గ్రామస్తులు పలువురు భైంసాలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్‌ను కలిశారు. మొగ్లిలో కృష్ణ మందిరం నిర్మాణానికి రూ.40లక్షల నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, గోవింద్ పటేల్, మధుపటేల్, సాయినాథ్, మొగ్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

లక్ష్మణచాంద: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసుకుంటే విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె లబ్ధిదారులకు సూచనలు చేశారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

కుంటాల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో అల్లాడి వనజ సూచించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా చూడాలని పేర్కొన్నారు. ఏపీవో గట్టుపల్లి నవీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దత్తురాం పటేల్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ కత్రాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

13న దివ్యాంగుల మహాసభకు తరలిరావాలి

సారంగపూర్: హైదరాబాద్‌లో ఈనెల 13న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సాగర్ మాదిగ అన్నారు. మండలకేంద్రంలో దివ్యాంగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ఛలో హైదరాబాద్ పేరిట ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ రవిమాదిగ, కాసారం రాజేశ్వర్, శ్రీనివాస్, ఎనుగంటి అన్వేశ్, శంకర్ తదితరులు ఉన్నారు.

బస్టాండ్ ఇన్‌గేట్ మూసివేయొద్దని వినతి

ఖానాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్న అధికారులు ఇన్‌గేట్ ద్వారాన్ని మూసివేయడం సరికాదని ఇన్‌గేట్ పరిధిలోని కాంప్లెక్స్‌ల యజమానులతోపాటు వ్యాపారులు కోరారు. ఇన్‌గేట్ మూసివేత పనులు నిలిపివేయాలని బుధవారం తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్‌సింగ్‌కు ప్రయాణికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఆర్టీసీ అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సుమన్, సుభాష్, నాగరాజు, రాకేశ్, రాజేందర్ తదితరులున్నారు.

కార్మికుల అరెస్టు సరికాదు

దస్తురాబాద్: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడే మధ్యాహ్న భోజన కార్మికులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్ అన్నారు. బుధవారం దస్తురాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నాకు దిగుతారని కార్మికులను అరెస్టు చేసి పోలీసులకు తరలించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్తవ్వ, లావణ్య, అముర్త, విజయ, దేవక్క, నర్సవ్వ, రజిత, తదితరులున్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

బాసర: మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై పోలీసులు మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైతే 1930కి కాల్ చేయాలని ఎస్సై శ్రీనివాస్ సూచించారు.

గంగపుత్రులు రాణించాలి

భైంసారూరల్: గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణించాలని గంగపుత్ర యువ తరంగిణి జిల్లా అధ్యక్షుడు మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని కోతల్‌గాం, ఎగ్గాం, బిజ్జూర్ గ్రామాల్లో నిర్వహించిన చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి యువత నడుం బిగించాలన్నారు. ప్రభుత్వ పథకాలు గంగపుత్రులకు అందేలా పాలకులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొంతుల్‌వార్ పవన్, శివరాత్రి దత్తాత్రి, రాజేశ్వర్, గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఖానాపూర్: తల్లిపాలు తాగిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పెంబి సీహెచ్‌వో మీరాబాయి పేర్కొన్నారు. పట్టణంలోని విద్యానగర్–2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం టీచర్ జ్యోతి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఎర్వచింతల్, చామన్‌పెల్లి, కోలాంగూడ కేంద్రాల్లో వారోత్సవాలు నిర్వహించారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే)లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎంపీవో అమీర్‌ఖాన్, అంగన్‌వాడీ టీచర్ సునీత, కార్యదర్శి ప్రియాంకరెడ్డి పాల్గొన్నారు.

భైంసారూరల్: తల్లిపాలే బిడ్డకుశ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. మండలంలోని దేగాం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. నర్సవ్వ, పంచశీల, దేవలత, ఏఎన్‌ఎంలు జయ, రాజకళ ఉన్నారు.

తానూరు: మండలంలోని కోలూరు–2వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు శోభ, సులోచన, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బీమా చెక్కులు అందజేత

లక్ష్మణచాంద: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్)లు రైతులకు అందించి అండగా నిలుస్తున్నాయని డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి పేర్కొన్నారు. లక్ష్మణచాంద పీఏసీఎస్‌లో సభ్యులైన రాచాపూర్‌కు చెందిన గడ్డం శంకర్, చింతల్‌చాందకు చెందిన సుంకరి గంగాధర్, మునిపెల్లికి చెందిన పార్‌పెల్లి రఘురెడ్డి, ధర్మారం గ్రామానికి చెందిన నాగుల రాజేశ్వర్, తిర్పెల్లికి చెందిన చుంచు శివ్వన్న అనే రైతులు ఇటీవల మరణించారు. దీంతో ఒక్కో రైతు కుటుంబానికి బీమా రూ.రెండు లక్షలు మంజూరయ్యాయి. మొత్తం రూ.10లక్షల విలువైన చెక్కులను రఘునందన్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి పాపారావు బుధవా రం అందజేశారు. జిల్లా సహకార అధికారులు రాజమల్లు,భూమన్న, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, చైతన్య, సంఘం కార్యదర్శి ఉదయ్, శ్రీనివాస్, డైరెక్టర్లు చిన్నరాజరెడ్డి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సోన్: ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సోన్ పీహెచ్‌సీ వైద్యులు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా పర్యవేక్షకుడు అనిల్‌కుమార్‌తో కలిసి హెచ్ఐవీ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, స్టాఫ్‌నర్స్ సునీత, డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ముధోల్: వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. బుధవారం ముధోల్ ప్రధాన రహదారి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై పలువురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

భూమిపూజ

దస్తురాబాద్: మండలంలోని మున్యాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వంబర్, పాఠశాల చైర్మన్ సుజాత, పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.